వాంబే కాలనీ సమస్యలపై జోనల్ కమిషనర్‌ని కలిసిన సిఐటియు జోన్ కమిటీ

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి మండలం నేరెళ్ల వలస వాంబే కాలనీ నివాసం ఉంటున్న ప్రజల సమస్యలపై ఈరోజు సిఐటీయు జోన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్‌తని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిఐటీయు జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ జీవీఎంసీ నాలుగో వార్డ్ నేరెళ్ల వలస వాంబో కాలనీలో డ్రైనేజీ సైడ్ కాలవలు తుప్పలు పలు సమస్యలు ఉన్నాయని సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు గ్రీవెన్స్ సందర్భంగా జోనల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పంపాను సూర్యనారాయణ అన్నా బత్తుల నర్సింగ్ రావు బాలాజీ శ్రీనివాస్ తదితర వాంబే కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మెరిట్ ర్యాంకర్లను ఓపెన్ కేటగిరి నుండి...

రిజర్వేషన్‌లోకి మార్చడం రాజ్యాంగ విరుద్ధం

- డీఎస్సీ రిజర్వేషన్ల కోటాలో కోత పెట్టిన కూటమి

- విదసం నిరసన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : డీఎస్సీ నియామకం లో రిజర్వేషన్ విధానం గాడి తప్పిందని, మెరిట్ ర్యాంకర్లను ఓపెన్ కేటగిరి నుండి రిజర్వేషన్ లోకి దించడం రాజ్యాంగ విరుద్ధమని విదసం (విస్తృత దళిత సంఘాల)ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు తెలిపారు. మెరిట్ సాధించిన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరి నుండి రిజర్వేషన్ కోటా లోకి మార్చడం జీఓ 77 కు విరుద్ధం , రోస్టర్ లో వర్టికల్ పద్ధతిలో రిజర్వేషన్ అమలు చేయాలని డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు.. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. డీఎస్సీ రిజల్ట్ వచ్చిన నేపథ్యంలో అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు కాల్ లెటర్లు రాకపోవడంతో వారి వారి ర్యాంకు, మార్కుల జాబితాతో కూడిన వినతి పత్రాలు పట్టుకుని విదసం నేతృత్వంలో పలువురు బాధితులు కలెక్టరును ఆశ్రయించారు .. ఎస్సీ ఎస్టీ బీసీ ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరి కి చెందిన అభ్యర్థుల్లో కొందరు మంచి ర్యాంకులు సాధించి మెరిట్ లో స్థానం పొందినప్పటికీ వారిని కిందకు దించి రిజర్వేషన్ రోస్టర్ పెట్టడం వల్ల రోస్టర్ జాబితా లో ఉన్న అర్హులకు కాల్ లెటర్ రాలేదు అని బాధితులు మీడియా ముందు గోడు వెళ్లబోసు కున్నారు.. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ ఈ జిల్లాలో %బాార్రాజు% లో ఓపెన్ లో 115 పోస్టులు ఉండగా వాటిలో మెరిట్ లో సెలెక్ట్ చేసిన 58 మందిలో 20 కి పైగా ఎస్సీ ఎస్టీ లు మంచి ర్యాంకులు సాధించారని వారిని ఓపెన్ కేటగిరి జాబితాలో కాకుండా రిజర్వేషన్ కేటగిరీకి దించడం వల్ల రోస్టర్ ప్రకారం అర్హత కలిగిన 20 మంది రిజర్వుడు అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించి వారికి కాల్ లెటర్లు పంపలేదన్నారు .. ఓపెన్ లో 38 ర్యాంక పొందిన అభ్యర్థిని రోస్టర్ లో ఎస్సీ ఏ లోకి మార్చడం వల్ల ఎస్సీ ఏ లో మొదటి ర్యాంకు స్థానంలో ఉన్న 146 వ ర్యాంకర్ ఇ లోవరాజు ను అనర్హుడిగా చేశారు. ఎస్సీ సి లో ఉన్న 24 ర్యాంకర్ ను ఓపెన్ నుండి తొలగించి ఎస్సీ సి మార్చడం వల్ల ఎస్సీ సి లో 7 వస్థానంలో ఉన్న 149 ర్యాంకర్ జీ అనీల్ కుమార్ 8 వస్థానానికి దిగిపోయింది అందువల్ల అతనికి కాల్ లెటర్ రాలేదు. ఎస్సీ బి చెందిన అభ్యర్థి ఓపెన్ లో 39 వ ర్యాంకు సాధించి మెరిట్ లో ఉన్నాడు. అతన్ని ఎస్సీ బి రోస్టర్లోకి తెచ్చారు.దీంతో ఎస్సీ బి కేటగిరీ లో 6 స్థానంలో ఉన్న 360 ర్యాంకర్ శేఖర్ బాబు అనే అభ్యర్థిని 7 వస్థానానికి దిగిపోవడం ఇతన్నీ అనర్హుణ్ణీ చేశారు. ఇలా బిసి బి లో 23, 34 ర్యాంకుల వారిని బిసి బి లోకి మార్చి బీసీ బి లో అర్హత సాధించిన గంగయ్య నాయుడు, షీలా బియాంగో లు కి టీచర్ అయ్యే అవకాశం కోల్పోయారు, ఎస్టీ లో 8 మంది %బా+ు% లు మెరిట్ ర్యాంకులు సాధిస్తే వారినీ ఎస్టీ రోస్టర్లోకి నెట్టేసి 8 మంది రిజర్వుడు అభ్యర్థుల కు కాల్ లెటర్లు పంప లేదు.. ఎస్సీ ఎస్టీ లు మెరిట్ సాధిస్తే వారిని ఓపెన్ లోనే నియమించాలని నిభందనలు చెబుతుంటే దానికి విరుద్ధంగా ఆ ర్యాంకర్ ను రిజర్వేషన్ జాబితా లో చేర్చి వర్టికల్ రిజర్వేషన్ల విధానానికి గండి కొట్టారని విమర్శించారు. ఇలా చీకటి పద్ధతిలో మెరిట్ వారిని రిజర్వేషన్ లో పెట్టడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో రిజర్వుడు పోస్టులు తగ్గిపోయి ఆ మేరకు అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీలు టీచర్ ఉద్యోగానికి దూరమయ్యే దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం జీవో 77 ద్వారా కాస్ట్ రిజర్వేషన్లు వర్టికల్ గా అమలు చేసి మెరిట్ వచ్చిన వారిని ఓపెన్ కేటగిరి లో నియమించాలని డిమాండ్ చేశారు, మార్కులు ఆధారంగా ర్యాంకులు, జిల్లాలు ,రిజర్వేషన్ల ప్రాతిపదికన మెరిట్ జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాజి ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రవి, డీఎస్సీ బాధితులు లోవరాజు , అనీల్ కుమార్, శేఖర్ బాబు, గంగయ్య నాయుడు, శీలా బియాంగో తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ యంత్రాలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కేజీహెచ్ సిఎస్సార్ భవనంలో ఏర్పాటు చేసిన కాన్సర్ చికిత్సా కేంద్రంలో రూ.40 కోట్లతో సమకూర్చిన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు చైర్మన్ సీతంరాజు సుధాకర్, స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, సూప రింటెండెంట్ డా.వాణి, మెడికల్ కాలేజీ ప్రిన్సి పాల్ డా.సంధ్యాదేవి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా.శ్రీనివాస్, డా.శిల్ప, డాక్టర్ పాండు రంగ కుమారి, ఇతర అధికారులు, వైద్యులు.

విశాఖ పోర్టును సందర్శించిన నేపాల్ బృందం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కోల్‌కతాలో నేపాల్ కాన్సుల్ జనరల్ ఝుక్కా ప్రసాద్ ఆచార్య, ఉప కాన్సుల్ జనరల్ జనక్ రాజ్ భట్టలు సెప్టెంబర్ 1, సోమవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే నేపాల్ బృందానికి ఆత్మీయ స్వాగతం పలికి, పోర్ట్ కార్యకలాపాలు, వివిధ వ్యూహాత్మక ప్రణాళికలను వివరించారు. ఈ సందర్శనలో భాగంగా నేపాల్ ప్రతినిధి బృందానికి పోర్ట్‌లోని మౌలిక వసతులు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం, ఆధునీకీకరణ, యాంత్రీకరణ చర్యలు, కవర్ స్టోరేజ్ సదుపాయాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక అవసరాల కోసం ఎస్టీపీ ద్వారా నీటి పునర్వినియోగం వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా, పెట్టుబడి అవకాశాలు మరియు దిగుమతి ఎగుమతుల విస్తరణకు సంబంధించిన మార్గాలు గురించి చర్చించారు.పోర్ట్ కార్యదర్శి టి. వేణు గోపాల్, ఈ వివరాలను మీడియా కు వెల్లడించారు.

పీజీఆర్ఎస్‌కు ఐదు అర్జీలు

విశాలాంధ్ర - భీమిలి : జోన్-1-, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంకు 05 అర్జీలు వచ్చినవి. పట్టణ ప్రణాళిక విభాగానికి -01 ఇంజనీరింగ్ విభాగానికి - 04 తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని జోనల్ కమిషనర్ తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర - మల్కాపురం : అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కూటమి నాయకుల పేర్కొన్నారు ఈ సందర్భంగా సోమవారం 131 బూత్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ వీపు గన్నబాబు గారి ఆదేశాల మేరకు అర్హులైన పెన్షన్ దార్లకు ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే కోటమే ప్రభుత్వం లక్ష్యన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన సాధన లక్ష్యంగా స్త్రీ శక్తి పథకం

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గాజువాక : మహిళల ఆర్థిక స్వావలంబన సాధన లక్ష్యంతో స్త్రీ శక్తి పథకం ఏర్పాటు జరిగిందని గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్ల శ్రీనివాస రావు అన్నారు. స్త్రీశక్తి పథకంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. సోమవారం గాజువాక క్లబ్లో స్త్రీ శక్తి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల జీవన ప్రమాణాలు పెంచడానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. సూపర్ సిక్స్ పథకాల కాల అమలును వివరిస్తూ ప్రజా సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అమలు జరపడంలో ఎటువంటి అంతరాలకు చోటు ఇవ్వకుండా కార్యాచరణ కొనసాగుతోందని చెప్పారు. ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతున్న శైలిని వివరించారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ఇవన్నీ స్త్రీ శక్తి పథకాలలో భాగమేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అంచెలంచెలుగా పథకాలు అమలు జరుపుతూ సంక్షేమం వైపు ముందుకు అడుగులు వేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని వివరించారు. లబ్ధిదారులు ఆయా పథకాలు అందుకోవడానికి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, బిజెపి ఇన్చార్జ్ కరణం రెడ్డి నరసింగరావు, టిడిపి ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ ఇంకా కూటమి నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్‌గా పీవీవీ సత్యనారాయణరాజు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన ఇంజినీరుగా పి.వి.వి.సత్యనారాయణ రాజు సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఇంజనీర్ విభాగంలో బాధ్యతలను స్వీకరించారు. ప్రభుత్వం ప్రధాన ఇంజనీరుగా పదోన్నతిని కల్పిస్తూ జీవీఎంసీలో పోస్టింగ్ కల్పించిందని, దీనిని ఎంతో బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మౌలిక వసతుల కల్పనకు నిత్యం కృషి చేస్తానని బాధ్యతలను స్వీకరించిన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. అనంతరం విశాఖ నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించిన శాసనసభ్యులు గంటా

విశాలాంధ్ర - ఆనందపురం : భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు. ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామానికి చెందిన కడియం నానాజీకి, శాసన సభ్యులు భీమిలి జనసేన పార్టీ నాయకులు శాఖరి శ్రీనుబాబు ఆధ్వర్యంలో 67 వేల 729 రూపాయలు బాధితులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, లోడగల సురేష్ కుమార్, కొయ్య నాని, నమ్మి శ్రీను, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ లోడగల రమణ, మాజీ ఎంపిటిసి లోడగల వెంకట్రావు, బమ్మిడతారక్, వైస్ సర్పంచ్ ఈగల నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న ఆదాయానికే కన్నం వేయాలని చూసిన ఇద్దరు ఉద్యోగులు

సీసీ కెమెరాలు చూసి పట్టుకున్న ఈవో

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : అప్పన్న ఆదాయానికే కణం వేయాలని చూసిన ఇద్దరు ఉద్యోగులను సమాచారం దేవస్థానం ఈవో పట్టుకొని కేసు నమోదు చేసి సస్పెండ్ చేశారు. సింహాచలం దేవస్థానం లో సోమవారం హుండీ ఆధాయం లెక్కిస్తున్న ప్పుడు కాంట్రేగుల రమణ అనే దేవస్థానం పర్మినెంట్ ఉద్యోగి, పంచదార్ల సురేష్ అనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి 50,500 నగదు (105 ఐదు వందల నోట్లు) దొంగతనం చేశారు. హ్యాండ్ బ్యాగ్లో పెట్టారు. ఈఓ సీసీ కెమెరాలో చూసి పట్టుకున్నారు. వారిపై పోలీస్ కేసు పెట్టారు. పర్మినెంట్ ఉద్యోగి ని సస్పెండ్ చేసినట్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుంచి తప్పించినట్టు ఈఓ తెలిపారు. భక్తులు ఎంతో నమ్మకంతో హుండీలో వేసిన కానుకలను కొంతమంది ఉద్యోగులు కాజేస్తున్నారన్న వాదన, ఆరోపణలు ఇప్పుడు రుజువయ్యాయి. ఉండి లెక్కింపు సందర్భంగా మరింత పట్టిష్టంగా చేయకపోతే ఎలాంటి సంఘటనలు పునరావత జరిగే ప్రమాదం ఉందని అనేకమంది భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

క్షతగాత్రులకు జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరామర్శ



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పాడేరు మండలం చింతల విధి సమీపంలో ఆదివారం సాయంత్రం వినాయక విగ్రహ నిమజ్జన ఊరేగింపు పై స్కార్పియో దూసుకొచ్చి ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శ్రీమతి జల్లపల్లి సుభద్ర గారు సోమవారం పరామర్శించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వంతల దాలిమా, కొర్ర విశ్వలను పరామర్శించే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వీరితో పాటు దోడుపుట్టు సర్పంచ్ తండ్రి హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న చందోర్ గారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడ వైద్యులకు సూచించారు. క్షతగాత్రులు పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారని త్వరగా కోలుకునేలా అన్ని రకాలుగా వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరునట్లుగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సుభద్ర గారు మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు పాడేరులో దురదృష్టవ శాత్తు జరిగిన ఈ ప్రమాదం తన దిగ్భ్రాంతిక గురిచేసిందన్నారు. ఏది ఏమైనా నిమజ్జనం సమయంలో నిత్యం అప్రమత్తంగా ఉండడం

షిప్ యార్డ్ లే అవుట్ భూ కబ్జా పై స్పందించిన ఎమ్మెల్యే గంటా

- పూర్తి స్థాయి నివేదకతో కార్యాలయానికి రావాలని అధికారులకు ఆదేశం

- 30 కోట్లు ప్రభుత్వ భూమి కబ్జాలో జరుగుతున్నా అక్రమానిర్మాణలపై అధికారులు నిర్లక్ష్యం

విశాలాంధ్ర - పీఎంపాలెం : కబ్జాలకు మధు రావాడ అడ్డాగా మారిందని, వాటికి అధికారులు అండగా ఉంటూ అందిన కాడికి దోచుకుంటూ ప్రభుత్వ సొమ్ముకు గండి కొడు తున్నారని వార్తలు జోన్2 పరిసర ప్రాంతాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బింద్రానగర్ షిప్ యార్డ్ లే అవుట్ ఫేస్-1లో అది ప్రభుత్వ భూమి అని అధికార్లుకు తెలిసినా జీవిఎంసీ పట్టణప్రాణాళిక, రెవిన్యూ అధికార్ల చర్యలకు వెనుకంజ వేస్తున్నరన్న ఆరోపణలు గట్టిగానే విని పిస్తున్నాయి. లే అవుట్‌లో దర్జాగా అక్రమనిర్మాణం చేస్తున్న విషయం అధికారులుకు తెలిసి నేటికీ నెలరోజులు కావస్తున్న పూర్తి స్థాయిలో సర్వే నివేదిక రావాలని చేతులెత్తసారు. దీనితో జోన్ 2 జీవిఎంసీ సర్వేయర్ ప్రభాకర్ రావు సర్వే నివేదిక గత నెల 7వ తేదీన జోనల్ కమిషనర్ కు, జోన్ 2అసిస్టెంట్ సిటీ ప్లానర్‌కు అందించి నేటికీ నాలుగు వారాలు అయినా ఎటువంటి చర్యలు చర్యలు తీసుకోకపోగా అక్రమణదారుడికి అధికార్లులు సహకరిస్తూ ఆక్రమణ దారుడు నిర్మాణపనులు కొనసాగిస్తూ తన పని తాను చేసుకొంటున్నారు. ప్రతి విషయములో కబ్జా దారుడికి అండగా నిలుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అన్న విమర్శలు మధుర వాడలో ఏ కూడలి వద్ద నిలబడినా భూ కబ్జాపై నలుగురు మాట్లాడుకొంటున్నారు. ఇదే విషయమై స్థానిక భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి రావడంతో సోమవారం 7వ వార్డు లో పలు అభివృద్ధి శంకుస్థాపన నిర్వహించారు, అనంతరం మీడియా ప్రతినిధులు ఈ భూ స్కాం పై సోమవారం విశాలంధ్ర పత్రిక లో వచ్చిన అంశాలపై అయన స్పందించారు. జోనల్ కమీషనర్ కనమహాలక్ష్మికి పూర్తి స్థాయి సమాచారంతో సంబంధిత అధికులతో కలిసి తన కార్యాలయానికి రావాలని ఆదేశించారు. ఇంత జారుతున్న చర్యలు చేపట్టకపోవడం పై అయన ఆగ్రహం వ్యక్తం చేసారు.

రెవిన్యూ చర్యలు సూన్యం

నిబంధలకు విరుద్ధంగా రస్తా భూమిని కొట్టేస్తున్న విశాఖ రూరల్ రెవిన్యూ అధికారులు సంపాందించక పోవడంతో కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. బింద్రానగర్ షిప్ యార్డ్ లే అవుట్ లో సుమారు 67 సెంట్ల రస్తా భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతన్న అధికారులు కన్నెత్తి చూడడంలేదని విమర్శలు జోరందు కున్నాయి. మధురవాడలో ప్రభుత్వ భూములు రోజు రోజుకు ఆక్రమణలకు గుర వుతున్న రెవిన్యూ అధికారులు మాత్రం ముడుపుల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాల్సింది పోయి తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మధు రవాడ పరిసర ప్రాంతాల్లో అత్యంత విలువైన భూములను కాపాడాల్సిన అధికారులే ఆక్రమణ దారులతో చేతులు కలిపి దండిగా దండు కుంటున్నారు అని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.

ఎయిమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఎయిమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో గాజువాక ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ అక్టోబర్ 4, 5 మరియు 11,12 తేదీలలోను, నవంబర్ 8,9 నిర్వహించాలని ఎయిమ్స్ డైరెక్టర్స్ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఈ స్పోర్ట్స్ మీట్ కు సంబంధించి గోడ పత్రికను గాజువాక శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆటలపై ఆసక్తి పెంచడం అవసరమని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ఎయిమ్స్ పాఠశాలల డైరెక్టర్స్‌ను శాసనసభ్యులు అభినందించారు. 6 తరగతి నుంచి 10 తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్రికెట్, కోకో, చదరంగం, క్యారమ్స్, మరియు అథెలెటిక్స్ మొదలగు క్రీడలు నిర్వహింస్తున్నామని డైరెక్టర్స్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్స్ ఏ.వాసు దేవరావు, ఎస్‌వికే.పరశురాం, కెవి.సత్య నారాయణ, ఎస్.లక్ష్మణరావు, ఎం.త్రినాధ రావు, వైవి.ప్రసాద రావు, డి.లక్ష్మణరావు, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

స్థలం కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం రామవరం పంచాయతీలో మాజీ సర్పంచ్ కుమారుడు 2006వ సంవత్సరం లో సర్వే నెంబర్ 11 లో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను కబ్జా చేశారని ప్రభుత్వాలు వాటిపై చర్యలు తీసుకోవాలని, ఈ స్థలాలపై దృష్టి సారించి పేద ప్రజలకు ఇప్పించవలసిందిగా రామవరం గ్రామ ప్రజలు అక్కిరెడ్డి పెంటయ్య కలెక్టర్ గారికి వినతి పత్రంలో సమర్పించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదవారికి స్థలాలను అందించాలని కోరాడు.

విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలి : ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర - విశాఖ : ఈశాన్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని ఏ ఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాతావరణ శాఖ ప్రకటనను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని కోరారు. గతంలో విద్యాశాఖ అధికారులు సెలవు ప్రకటించినప్పటికీ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టించుకోలేదని వాపోయారు. విద్యార్థులు యూనిఫామ్ కాకుండా సాధారణ దుస్తుల్లో రావాలని విద్యాసంస్థల యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నాయని అన్నారు. నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారి కోరారు.

సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాలలో 2025 సెప్టెంబర్ 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, బ్యాంకు మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక కుటుంబ తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు.

బీజేపీ ఆందోళనలు హాస్యాస్పదం : ప్రియాంక దండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీహార్ లో చేస్తున్న ఓటర్ అధికార యాత్రలో ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తి మీద అనవసర వాఖ్యలు చేసారని తప్పుడు ఆరోపణలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ అధ్యక్షుడు పివిఏన్ మాధవ్ మహిళ మోర్చకు పిలుపునివ్వడం ఆస్యాస్పదంగా ఉందని, బీజేపీ ఓటు చోరీ చేసిందని దేశమంతా నమ్ముతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బీజేపీ కొత్త నాటకం మొదలు పెట్టిందని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు. ఇప్పటికే బీహార్ రాష్ట్రంలో దర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య నారాయణ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆధారాలు పరిశీలించి పోలీసులు మొహమ్మద్ రిజ్వీ అలియాస్ రాజా అనే అతనిని అరెస్ట్ చేసి న్యాయ మూర్తి ముందు హాజరు పరిచగా రిమాండ్ కి పంపారని,అతను కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కాదని ,పోలీసులు ఎక్కడా రాహుల్ గాంధీ ఆరోపణలు చేసినట్టు చెప్పలేదని, ఆధారాలు కూడ చూడలేదన్నారు. ఓటర్ అధికార యాత్రలో అల్లరి సృష్టించడానికి బీజేపీ కొంతమందిని అల్లరి మూకలని పంపించినట్టు అనుమానంగా ఉందని ఆమె ఆరోపించారు .రాహుల్ గాంధీ స్వయంగా మోదీ తల్లిని దూషించినట్టు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని ప్రియాంక డిమాండ్ చేసారు. రాహుల్ గాంధీ తల్లికి ఎంత గౌరవం ఇస్తారో దేశ ప్రజలకు తెలుసని, ప్రధాని మోదీ గురించి కూడ దేశ ప్రజలకు తెలుసని, మోదీ స్వయంగా నాది బయాలజికల్ బర్త్ కాదని చెప్పడంతో నవమాసాలు మోసిన తల్లిని మోదీ అవమానించారని ప్రియాంక ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీకి సొంతంగా 0.5% ఓటు బ్యాంకు కూడ లేదని, టీడీపీ తో పొత్తు లేకపోతే ఒక్క సీటు కూడ గెలిచే సత్తా బీజేపీకి లేదని, టీడీపీ బిక్ష వల్లే ఈరోజు రాష్ట్రంలో బీజేపీ 3 ఎంపీలు, 8 శాసనసభ స్థానాలు గెలవగలిగిందన్నారు. అసత్య ఆరోపణలతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఏన్ మాధవ్ ప్రజలను తప్పుద్రోవ పట్టించి ఎదగాలని చూస్తున్నారని, ప్రజలు ఇంక బీజేపీని నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు..ప్రజలు బీజేపీకి త్వరలోనే గట్టి బుద్ధి చెప్తారని, బీహార్ లో మా కూటమి అధికారంలోకి రాబోతోందని ఓటర్ అధికార యాత్రలో ప్రజల నుండి వచ్చే ఆదరణ దానికి నిదర్శనం అని ప్రియాంక తెలిపారు.

మధురవాడ 7వ వార్డులో ఎమ్మెల్యే గంటా విస్తృత పర్యటన

- పిలకవాని పాలెంలో పించన్ల పంపిణీ

- రూ. 1.11 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- చంద్రంపాలెంలో 41 అడుగుల వినాయకునికి పూజలు

విశాలాంధ్ర - మధురవాడ : జీవీఎంసీ 7వ వార్డులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం విస్తృత పర్యటన చేసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పిలకవానిపాలెంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. మిథిలాపురి ఉడా కోలనీలో రూ. 1.11కోట్ల అంచనా విలవతో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన, చంద్రంపాలెంలో 41 అడుగుల వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంర్భాలలోఆయన మాట్లాడుతూ ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రాంతాల అభివృద్ధితోపాటు మెరుగైన సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అంద జేసస్తామని, దివ్యాంగ పెన్షన్ల విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్లు పిల్లా మంగమ్మ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, కె.అచ్యుతరావు, శాఖారి శ్రీనివాస్, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ జిల్లా చైర్మన్ కోన తాతారావును కలిసిన పీఏసీఎస్ చైర్మన్‌లు రౌతు, పాండ్రంకి



విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఆనందపురం పిఎసిఎస్ చైర్మన్ పాండ్రంకి అప్పలరాజు విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ కోన తారావును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సమస్యలు వివరించి ఎకరానికి ఐదు లక్షలు రుణం అందిస్తున్న డిసిసిబి ఒక ఎకరానికి 10 లక్షలు మంజూరు చేయాలని అడిగారు. అలాగే డ్వాక్రా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈవో డివిఎస్ వర్మ, తర్లు వాడ సర్పంచ్ బిఆర్‌బి.నాయుడు, సీఈవోలు బి.దశావతారం, ఎస్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఎస్ఈజెడ్‌కు భూమిని గుర్తించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ.జెడ్) కోసం భీమిలి నియోజకవర్గంలో 50 ఎకరాల భూమిని గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. కావాలని మహిళా పారిశ్రామిక వేత్తలు ఎప్పటినుంచో కోరుతున్నారన్నారు. 2014-19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు 100 ఎకరాలు గుర్తించామని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఓజోన్ వ్యాలీ, బావికొండ ప్రాంతాల్లో 25 ఎకరాల నుంచి 50 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని ఏపీఐఐసీ అధికారులు గంటాకు తెలియజేశారు. కణమాంలో ఎస్.ఈ.జెడ్.కు అవసరమైన భూమి అందుబాటులో ఉందన్నారు.

లూలుకి భూమి కేటాయింపు రద్దు చేయాలి : విశాఖ ప్రజా వనరుల పరిరక్షణ వేదిక డిమాండ్

విశాలాంధ్ర - విశాఖ : విశాఖ సాగర తీరంలో లూలు సంస్థ కి 13.74 ఎకరాల అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని కేటాయించడాన్ని విశాఖపట్నం ప్రజా వనరుల పరిరక్షణ సమితి తీవ్రంగా తప్పు బట్టింది. సోమ వారం నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వ హించింది. ఆ వేదిక ఛైర్మన్ రాణి శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు, ఖజానాకు ధర్మకర్తగా ఉండాల్సిన ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత ఖరీదైన భూములను లులూ సంస్థకు కట్టబెట్టడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వ భూమిని ప్రజల ప్రయోజనాలకే వినియోగించాలని హితవు పలికారు. తక్షణమే లూలుకి భూమిని కేటాయిస్తూ ఇచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండు చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ, సిపిఐ నేత సీహెచ్. రాఘవేంద్రరావు మాట్లాడుతూ కూటమి సర్కారు అధికారం చేపట్టిన తరువాత నగరంలోని ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతోందని విమర్శించారు. సి.ఆర్.జెడ్. నిబంధనలను ఉల్లంఘించి సాగర తీరంలోని 13.74 ఎకరాల భూమిని లూలుకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. చదరపు అడుగుకి

నెలకు రూ.1.50 చొప్పున ఏడాదికి రూ.4.51 కోట్లకు లూలు అద్దెకు ఇవ్వడం దారుణమన్నారు. ప్రజల ఆస్తిని కార్పొరేట్లకు అప్పగించడమేనని మండిపడ్డారు. నగరంలో ప్రభుత్వ స్థలాలన్నీ కనుమరుగైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల కోసం కేటాయిం చాల్సిన భూముల్ని ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా కార్పొరేట్లకు పంచి పెడితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ప్రభుత్వ విధానాల వల్ల జరగబోయే నష్టాన్ని విశాఖ నగరంలో ఉన్న ప్రజానీకానికి వివిధ పద్ధతుల్లో వివరించి చైతన్యం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. విశాఖ సాగర తీరంలో ఉన్న విలువైన సుమారు 14 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం లూలు సంస్థకు కారు చౌకగా కట్టబెట్టే జీఓను తక్షణమే రద్దు చేసి అక్కడ విశాఖ ప్రజలందరికీ ఉపయోగపడే సైన్స్ మ్యూజియం నిర్మించాలని డిమాండు చేశారు. విశాఖలో ప్రజా వనరుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రముఖ న్యాయవాది, కార్పొరేటర్ ఎ.జె. స్టాలిన్, వేదిక కన్వీనర్ సి.ఎన్. క్షేత్రపాల్, ఆర్కేఎస్వీ కుమార్, వెంకట లక్ష్మి, ఎం. పైడిరాజు, రెహమాన్, పలువురు పౌర, ప్రజా సంఘాల, కార్మిక, మహిళ, యువజన, విద్యార్థి, దళిత, సంఘాలతో పాటు వార్డు, నివాస్ సంఘాలు విశాఖ అభివృద్ధి కోరు కునే పలువురు పాల్గొని లూలు మార్టుకు ఇచ్చిన అన్ని రకాల అనుమతులు రద్దు చేయాలనీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ భూమిలో సైన్స్ మ్యూజియం నిర్మించి భావి తరాలకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమం తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ మాధవి, కె వనజాక్షి, ఎం మన్మధరావు, పి మణి అష్రాఫ్, జి రాంబాబు, ఎన్ నాగ భూషణం, అప్పారావు, బీబీ గణేష్, నారాయణ మూర్తిలతో పాటు అనేకమంది తమ అభి ప్రాయాలను తెలియజేసారు. అనంతరం లూలు భూములు రద్దు చేసి ఆప్రాంతంలో సైన్స్ సిటీ ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

కృష్ణా కాలేజీలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ : మద్దిలపాలెం కృష్ణా డిగ్రీ, పీజీ కళాశాలలో 2వేల మందికి పైగా ఉన్న విద్యార్థులకు సరిపడినన్ని మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రిన్సిపల్ కనీసం మానవతా దృక్పథంతో ఆలోచన చేయకుండా ఉన్న అమ్మాయిల మరుగుదొడ్లలో వేర కాలేజీ కంప్యూటర్ పరికరాలు ఏర్పాటుకు అవకాశం ఇవ్వటం వల్ల విద్యార్థినిలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు వై.రాంబాబు, యు.నాగరాజు, వనజాక్షి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వారు ప్రిన్సిపాల్ ని కలిసి ప్రశ్నించారు. పురుషులకు కూడా సరిపడా మరుగుదొడ్లు లేవని వాడు తెలిపారు. నూతనంగా మరుగుదొడ్లు నిర్మించి, అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఉన్న మరుగు దొడ్లు కూడా పరిశీలించారు. అవి కూడా పరిశుభ్రంగా లేవని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని ప్రిన్సిపాల్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన, జిల్లా కార్యదర్శి అచ్యుత్, నాయకులు మధురెడ్డి, ప్రకాష్, కెల్ల రమణ, అభిషేక్ పాల్గొన్నాం

హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక : జీవీఎంసీ గాజువాక జోన్ పరిధి 72 వార్డులో హైమాస్ట్ లైట్లను వార్డు కార్పొరేటర్ ఏజె. స్టాలిన్ సోమవారం ప్రారంభించారు. వార్డు పరిధి లోని శ్రీనగర్ పార్కు, సోషల్ వెల్ఫేర్ కాలనీలో హైమాస్ట్ లైట్లను స్టాలిన్ ప్రారంభించి మాట్లా డుతూ వార్డు పరిధిలో మౌళిక సౌకర్యాలు తో

పాటు హైమాస్ట్ లైట్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. వార్డు పరిధిలో పార్కుల అభివృద్ధితో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షులు ఏ.లక్ష్మణ్ రావు, సాలపు రామారావు, దొడ్డి సత్యారావు, ప్రతి నిధులు ఎం.మహాలక్ష్మి నాయుడు, సత్య నారాయణ, మూర్తి దాసరి విజయ సాయి, వి.సత్యనారాయణ, రాంబాబు, మురళీ, మూర్తి, అనురాధ, ఉమా దేవి, సిపిఐ కార్యదర్శి జి.ఆనంద్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన 8వ జోన్ 96 వార్డు పరిధిలో వెలంపేట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలతో పాటు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారి ఉన్నతకి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులుకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు. 96వ వార్డులో పలువురికి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని, 40 శాతం కన్నా తక్కువ అంగవైకల్యం కలవారికి పింఛన్లు తొలగిస్తున్నట్లు కొన్ని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఏపిడి చిరంజీవి, వార్డ్ సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి, కూటమి నాయకులు గొర్లి రాము, వేగి పరమేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కిల్లి రమేష్, బందారు నాగు, మౌళి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఏఐ, డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందిస్తున్న శామ్‌సంగ్

విశాలాంధ్ర - విశాఖపట్నం : ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ శామ్‌సంగ్ ముంబైలో గెలాక్సీ సాధికారత కార్యక్రమాన్ని ప్రారంభించింది. కమ్యూనిటీ ఆధారిత ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు మరియు పాఠశాల నిర్వాహకులు ఆధునిక డిజిటల్ సాధనాలు, బోధన పద్ధతుల్లో నైపుణ్యం పొందేలా చేసి, తరగతి గదులను మార్చడమే దీని లక్ష్యం అని సాంసంగ్ ఇండియా హెడ్ హిమాన్షు గుప్తా తెలిపారు. న్యూఢిల్లీలో విజయవంతంగా అమలు అయిన తరువాత, ఇప్పటికే 250కి పైగా పాఠశాలలకు చేరుకొని, 2,700 మందికి పైగా ఉపాధ్యా యులను ధృవీకరించిన గెలాక్సీ సాధికారత కార్యక్రమం ఇప్పుడు తన విస్తరణను ముంబై వరకు విస్తరించిందన్నారు. భారతదేశం యొక్క ఆర్థిక, విద్యా కేంద్రంలో ప్రారంభమైన ఈ విస్తరణ, దేశంలోని అభ్యాస పర్యావరణంపై శాశ్వత ప్రభావాన్ని సృష్టించాలనే శామ్‌సంగ్ దృష్టిని ప్రతి బింబిస్తుందన్నారు. ముంబై ప్రారంభ కార్యక్రమం మహారాష్ట్రతో పాటు పొరుగు రాష్ట్రాల 250 పాఠశాలల నుండి 350 మందికి పైగా ఉపా ధ్యాయులు మరియు పాఠశాల నాయకులను ఒకచోట చేర్చింది అని చెప్పారు. ఇది కార్యక్రమం వేగంగా విస్తరిస్తున్నదనాన్ని మరియు విద్యావేత్తలలో వృత్తిపరమైన అభివృద్ధికి ఉన్న బలమైన డిమాండ్‌ను నొక్కి చెబు తోందన్నారు. "భారతీయ విద్యలో ఆవిష్కరణల స్ఫూర్తికి ముంబై ప్రతీక. గెలాక్సీ సాధికారత ద్వారా, విద్యార్థులను మరింత నిమగ్నం చేయ డానికి, వారి ఉత్సుకతను రేకెత్తించడానికి మరియు దేశవ్యాప్తంగా తరగతులలో అర్థ వంతమైన మార్పును తీసుకురావడానికి అవస రమైన సాధనాలతో మేము ఉపాధ్యాయులను సిద్ధం చేస్తున్నాము. 2025 నాటికి 20,000 మంది ఉపాధ్యాయులను శక్తివంతం చేయడం మా లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యా సంబంధిత వర్గాల నిపుణులు, అలాగే సీబీఎస్ఈ, ఐ సిఎస్ఇ, ఐబి, ఐజిసిఎస్ఇ, మరియు రాష్ట్ర బోర్డులకు ప్రాతినిధ్యం వహించిన వందలాది మంది విద్యావేత్తలు హాజరయ్యారు.

గండి బాబ్జీ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పెందుర్తి : ఏపీ ఆయిల్ సీడ్స్ చైర్మన్, టిడిపి విశాఖజిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి జన్మదిన వేడు కలను ఎన్డీఏ కూటమి నాయకులు పెందుర్తిలో ఘనంగా జరుపుకున్నారు. పెందుర్తి తాండ్ర పాపారాయుడు కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించగా యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసారు.

జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 106 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 106 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 106 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 14, 3వ జోన్ కు 13, 4వ జోన్ కు 09, 5వ జోన్ కు 15, 6వ జోనుకు 09, 8వ జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 34 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఁ% అకౌంట్సు విభాగమునకు 11, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు 02, పట్టణ ప్రణాళిక విభాగమునకు 44, ఇంజినీరింగు విభాగమునకు 34, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 106 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్దిత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్దిత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పి.వి.వి. సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు రాయల్ బాబు, ఎమ్.ఆర్.ఎస్ అప్పారావు, పిఒ-యుసిడి పి.ప్రసన్నవాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, డీసీపీలు వెంకటేశ్వరావు, హరిదాసు, మధుసూదనరావు, రామమోహనరావు, ఏసీపీ లు, సివిఒ డా.ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఓ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఇలియోస్బ్రూవరీలో కింగ్‌ఫిషర్ ఉత్పత్తి ప్రారంభం

యునైటెడ్ బ్రూవరీస్ కార్యకలాపాలు విస్తరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం : హైనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్), ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిలో ఇటీవల లీజుకు తీసుకున్న ఇలియోస్బ్రూవరీలో తమ ప్రతిష్టాత్మక బ్రాండ్ కింగ్‌ఫిషర్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ డైరెక్టర్ వివేక్ గుప్తా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో యుబిఎల్ తమ తయారీ కార్యకలాపాలను బలోపేతం చేస్తోంది అని నిదర్శనగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన ఇలియోస్బ్రూవరీ ప్రతి నెలా 4.5 లక్షల బీర్ కేసుల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. దీనితో శ్రీకాకుళంలోని బ్రూవరీ సామర్థ్యంతో కలిపి నెలకు 12 లక్షల కేసుల బీరు తయారీ సామర్థ్యాన్ని చేరుకుంటుందన్నారు. తద్వారా అధిక నాణ్యత గల బీర్ కోసం ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగలదు అని చెప్పారు. "ఇలియో స్బ్రూవరీలో ఉత్పత్తిని ప్రారంభించటం అనేది ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన వృద్ధి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఉత్పత్తిని స్థానికీకరించడం, మా సరఫరా చైన్ ను బలోపేతం చేయడం , స్థానిక పర్యావరణ వ్యవస్థకు దీర్ఘకాలిక విలువను సృష్టించడం ద్వారా, పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడానికి మేము మంచి స్థితిలో ఉన్నాము అని చెప్పారు. ప్రగతిశీల విధాన వాతావరణం , రాష్ట్రంలో మా ఉమ్మడి బ్రూవరీ నెట్‌వర్క్ మద్దతుతో కింగ్‌ఫిషర్ ప్రేమికులకు స్థిరంగా మంచి సేవలు అందించగలమని మేము నిర్ధారిస్తున్నాము అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి , పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా 500 కంటే ఎక్కువమంది జీవనోపాధికి ఇలియోస్బ్రూవరీ మద్దతు ఇస్తుందని, ఇందులో ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ మరియు పంపిణీ వంటి అనుబంధ పరిశ్రమలలో అవకాశాలను సృష్టించడం కూడా ఉంటుంది అని తెలిపారు.

బెస్ట్ ఇన్ టెక్ అవార్డ్స్ 2025 విజేతల ప్రకటన

విశాలాంధ్ర - విశాఖపట్నం : దేశ వ్యాప్తంగా వివిధ శ్రేణుల్లో ఉత్తమమైన సామర్థ్యం చూపించిన వినియోగదారుల సాంకేతికత ఉత్పత్తుల విజయాన్ని గుర్తిస్తూ, అసాధారణ పనితీరును ప్రదర్శించిన మార్కెట్ లో నిజమైన వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించిన గాడ్జెట్‌లను ఎంపిక చేసేందుకు అమెజాన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే బెస్ట్ ఇన్ టెక్ అవార్డ్స్ 2025 విజేతల జాబితాను విడుదల చేశారు. సోమవారం నగరంలో ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో అమెజాన్ ఇండియా కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్ విభాగ డైరెక్టర్ జేబా ఖాన్ మాట్లాడుతూ ఈ గుర్తింపు ప్రక్రియ సమగ్రమైన మార్కెట్ డేటా మరియు భారతదేశంలో టెక్నాలజీ నేపథ్యంలో కస్టమర్ల ఫీడ్ బ్యాక్ నుండి వచ్చిందని తెలిపారు. గుర్తింపును సాధించిన ఉత్పత్తులు వివిధ మార్కెట్ సూచికలు ద్వారా నిరంతరంగా పనితీరును మరియు వినియోగదారు సంతృప్తి స్థాయిలను ప్రదర్శించా యన్నారు. వాస్తవమైన యూజర్ అను భవాలు మరియు ప్రాధాన్యతలను తెలియచే సాయ న్నారు. తమ టెక్ కొనుగోళ్లపై మార్గదర్శకత్వం కోసం వినియోగదారులు ముఖ్యంగా కీలకమైన షాపింగ్ సమయాల్లో నమ్మకమైన ఆధారాలపై ఆధారపడటం పెరిగింది అని చెప్పారు. బెస్ట్ ఇన్ టెక్ అవార్డ్స్ బీటా అనేది వాస్తవ ప్రపంచ పనితీరు మరియు కస్టమర్ సంతృప్తి ద్వారా వాస్తవంగా గుర్తింపు పొందిన ఉత్ప త్తులకు ప్రతిబింబంగా పని చేస్తుందన్నారు. భారతదేశం పరీక్షించిన మరియు అనుసరించిన సాంకే తికత ప్రాధాన్యతను ఈ పురస్కారాలు తెలియచేస్తూనే శ్రేష్టతను నిరంతరంగా అందించే తమ బ్రాండ్ భాగస్వాములను గుర్తిస్తున్నాయి అని చెప్పారు.

మేయర్‌ను కలిసిన జీవీఎంసీ ప్రధాన ఇంజినీరు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ ప్రధాన ఇంజినీరుగా బాధ్య తలు స్వీకరించిన పివివి సత్య నారాయణ రాజు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా మేయర్ ఛాంబర్ లో కలిసి జీవీఎంసీలో పర్యవేక్షక ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న తనకు ప్రభుత్వం జీవీఎంసీ ప్రధాన ఇంజనీరుగా పదోన్నతిని కల్పించిందని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీలో పర్యవేక్షక ఇంజనీరుగా విధులు నిర్వహిస్తూ అదే జీవీఎంసీలో ప్రధాన ఇంజనీరుగా పదోన్నతిని పొందడం అభినందనీయ మన్నారు. జీవీఎంసీలో ప్రధాని ఇంజనీరుగా జీవీఎంసీ లో చేపడుతున్న అభివృద్ధి పనులను, ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని ప్రధాన ఇంజనీర్ పివివి సత్యనారాయణ రాజును మేయరు అభినందిస్తూ ప్రశంసించారు.

అమేజాన్ ఇండియా నుంచి ఓనమ్ స్టోర్

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఐకమత్యంగా కలిసి మెలిసి ఉండటం, సంప్రదాయాలు, పంటల కోతల సీజన్ ను అనుసరించి, సంబరాలను మరింత ఆనందకరంగా చేయడానికి అమేజాన్ ఇండియా ఈ రోజు ఓనమ్ స్టోర్ ను ప్రకటించింది. సంప్రదాయబద్ధమైన కసవు చీరలు మరియు ధోతీలు నుండి ఓనమ్ సాధ్య అవసరాలు, పూజకు తప్పనిసరిగా ఉండవలసిన వస్తువులు, ఆకర్షణీయమైన గృహాలంకరణ వస్తువులు మరియు కుక్ వేర్ వరకు ఈ స్టోర్ దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఓనమ్ స్ఫూర్తిని మరియు రుచుల్ని నిజం చేస్తోంది. స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ మరియు బ్యూటీ, కిరాణా మరియు ఇంటి అవసరాలపై 60 శాతం వరకు తగ్గింపుతో, పండగలను ఆనందంగా ఆహ్వానించడానికి అవసరమైన ప్రతిది వారు ఇక్కడ చూడవచ్చు. ఉత్పత్తులను కనుగొనడానికి కస్టరమ్లు అమేజాన్ వారి ఏ ఐ పవర్డ్ షాపింగ్ అసిస్టెంట్ ను ఉపయోగించవచ్చు, వ్యక్తిగత సిఫారసులు పొందవచ్చు మరియు తమ పండగ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచవచ్చు. ఓనమ్ సంబరాలను మెరుగుపరచడానికి స్మార్ట్ ఫోన్లు మరియు యాక్సరీస్ పై 40 శాతం వరకు తగ్గింపుతో అందుబాటులో ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఓనమ్ సాధ్య అవసరాలపై 60 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు అన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో 328 విజ్ఞప్తులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వడంతో పాటు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమ వారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రజల నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్‌అశోక్ తోపాటు.... జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. లిఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. లిసోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 328 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 98 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 23, జీవీఎంసీ సంబంధించి 81 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 126 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించిన కోరమాండల్

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ పరిష్కార ప్రదాతలలో ఒకటైన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అణగారిన వర్గాలను ఉద్ధరించాలనే తమ నిరంతర ప్రయత్నాలలో భాగంగా విశాఖపట్నం ప్రాంతంలోని తొమ్మిది గ్రామాలలో 30 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతు ఇస్తూ సస్టైనబుల్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ (ఎస్ఈఈ) కార్యక్రమాన్ని ప్రారంభించింది. కంపెనీ యొక్క సామాజిక బాధ్యత కార్యక్రమం (సీఎస్ఆర్) లో భాగంగా, ఈ కార్యక్రమం, వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన మహిళలకు టిఫిన్ స్టాల్స్, కూరగాయల దుకాణాలు, టైలరింగ్ యూనిట్లు, జనరల్ స్టోర్స్, గ్రైండింగ్ మెషీన్లు, జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి సూక్ష్మ సంస్థలను స్థాపించడానికి మరియు నిర్వహించడానికి అవసరమైన వనరులు, శిక్షణ మరియు మద్దతును అందిస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఆర్థిక సహాయం, పరికరాలను మాత్రమే కాకుండా స్థిరమైన జీవనోపాధిని పొందటానికి, గృహ ఆదాయాలను పెంచడానికి, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వంను పెంపొందించడానికి వ్యాపార శిక్షణ మరియు ఆర్థిక అక్షరాస్యతపై కూడా దృష్టి పెడుతుంది. కోరమాండల్ ఇంటర్నేషనల్ సీఎస్ఆర్ అధిపతి జయగోపాల్ చతుర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "అర్థవంతమైన మరియు స్థిరమైన సామాజిక పురోగతిని సాధించడానికి బీద వర్గాల మహిళలకు సైతం తగిన ఆర్థిక అవకాశాలను అందించటం చాలా అవసరం అన్నారు. మా ఎస్ ఈ ఈ కార్యక్రమం ద్వారా, మేము వ్యవస్థాపక ప్రతిభను పెంపొందించడమే కాకుండా, మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును చూసుకోవడానికి అవసరమైన సాధనాలు, వనరులు మరియు మద్దతును కూడా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మహిళలు తమ స్వంత సూక్ష్మ వ్యాపార సంస్థలను స్థాపించడానికి మరియు అభివృద్ధి చేయడానికి అవకాశాలను అందించటం ద్వారా, అట్టడుగు వర్గాల మహిళల్లో విశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు దీర్ఘకాలిక స్థిరత్వంను పెంపొందించడంలో మేము సహాయం చేస్తున్నామన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడు, మొత్తం కుటుంబాలు మరియు సమాజాలు అభివృద్ధి చెందుతాయనే మా నమ్మకాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

కొత్త తరాన్ని రాజకీయాలకు పరిచయం చేసిన చంద్రబాబు...

భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని, తాను కూడా ఆయన ప్రొడక్టేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు కొత్త భాష్యం చెప్పి పాలనను ప్రజలకు చేరువ చేసిన చంద్రబాబు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తిరుపతి సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన చంద్రబాబు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. మొత్తం 5,442 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. 1978 మార్చి 15 వ తేదీన ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి 1980 అక్టోబర్ 11 న మంత్రిగా ప్రమాణం చేశారని పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు సంక్షోభంలో ట్రబుల్ షూటర్ గా పార్టీలోని ఎమ్మెల్యేలను నడిపించిన తీరు చంద్రబాబు నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. 1999 నుంచి 2004 మధ్యలో కీలక అంశాలపై నిర్ణయం కోసం ప్రధానులుగా పని చేసిన దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్ సహా ఢిల్లీ పెద్దలు చంద్రబాబు కోసం ఎదురు చూడడం

ఆ సమయంలో ఎంపీగా ఉన్న తనకు తెలుసునని చెప్పారు. హైటెక్ సిటీకి శ్రీకారం చుట్టిన చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తీసుకురావడం హైదరాబాద్ ఐటీకి గేమ్ చేంజర్ అని.. ఇప్పుడు విశాఖలో 6 బిలియన్ డాలర్లతో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ కూడా అలాంటి గేమ్ చేంజర్ కానుందన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు, కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసిన జీనోమ్ వ్యాలీ చంద్రబాబు దూరదృష్టికి ఉదాహరణలుగా అభివర్ణించారు. అయిదేళ్ల పాలనలో వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా.. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ ను అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలన్నారు.

రూ.500 దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు చేసింది బాబే..

రూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను రూ.3 వేలు చేసింది.. ఇప్పుడు రూ.6 వేలకు పెంచింది చంద్రబాబేనని గంటా గుర్తు చేశారు. ఆర్థికంగా పటిష్టమైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలను మించి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమంతోనే ప్రభుత్వ పాత్ర పూర్తవదని.. పెట్టుబడుల ఆకర్షణతో సంపద సృష్టించే దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీసుకువెళ్తున్నారని ప్రశంసించారు. విశాఖకు టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. విశాఖలో అయిదు నక్షత్రాల హోటల్స్ 6 ఏర్పాటు కానున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక విశాఖ పరిసరాల అభివృద్ధి శరవేగాన్ని అందుకుంటుందని అంచనా వేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు వెళ్తుండటంతో జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోయి.. మతి లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మునిగిపోయిన వైసీపీ పార్టీ నాయకులు జనసేన, బీజేపీల వైపు వెళ్ళిపోతున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి సభలకు జనం రాకపోవడంతో గ్రాఫిక్స్ తో జిమ్మిక్కులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. "ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు" ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

చరిత్ర గురించి విద్యార్థులు తెలుసుకోవాలి

విశాలాంధ్ర - తగరపువలస : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తగరపువలసలో చరిత్ర సబ్జెక్టు నందు నిష్ణాతులైన ఎమ్.రామ్ జోగినాయుడు విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అతను చరిత్రకు కాంపిటేటివ్ ఎగ్జామ్‌లో ఉండే ప్రాముఖ్యతను తెలుపుతూ ముఖ్యమైన చరిత్ర పాఠ్యాంశాలను

వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, ఉషాదేవి చారిటబుల్ ట్రస్ట్ వేముల వలస ఎమ్.ఆర్.జె.నాయుడు కళాశాలకు 15 సెట్టింగ్ దస్కను డొనేట్ చేసినందుకుగాను అతనికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అధ్యాపకులు విద్యార్థులు అతనికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల తరఫున సెకండ్ బీఎస్సీ ఆనర్స్ బోటనీ స్టూడెంట్ ఎం.హేమ మాణిక్యాలరావు మాకు కూర్చోవడానికి బెంచీలు డొనేట్ చేసిన సార్ కు మేము ఎంతో రుణపడి ఉంటామని తెలిపాడు. స్టూడెంట్స్‌ను కాంపిటేటివ్ పరంగా ప్రోత్సహించడానికి కాలేజీకి వచ్చి విద్యార్థులను మోటివేట్ చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రావణి కోరారు.